Regd. No. HND. 18

12 పేజీలు 75 పైసలు

15-10-1982 శుక్రవారం

రామా స్టీల్ ట్రేడర్స్
[హోల్ సేల్ ఇనుప వ్యాపారులు]
సిమ్లా హోటల్‌వద్ద-నెల్లూరు-3
ఫోన్: 5717, 5108, రెసి: 4214
మావద్ద తార్‌స్టీల్ రౌండ్లు, యాంగ్లర్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హోల్ సేల్‌గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 41

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, సర్టిఫికెట్లు జాబితాలు ప్రాంసరీనోట్లు, డై పెన్నులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర-నెల్లూరు.
Phone : 3649

## "హైదరాబాద్, ఢిల్లీలకు పరుగులెత్తకండి!"

### నెల్లూరు సభలో కాంగ్రెస్ వారికి రాజీవ్ చురక!

ఇందిరాకుమారుడు రాజీవ్ గాంధి మెత్తగా మాట్లాడినా, గట్టిగానే మందలించారు. కాంగ్రెస్‌వారు మాటకుముందు హైదరాబాదుకు, ఢిల్లీకి పరుగులెత్తడం నివ్వంటి. రాజీవ్ నెల్లూరికి 14 తేది మధ్యాహ్నం 3 గంటలకు చెప్పి, 4 గంటలకు వెళ్లాడని కార్యక్రమం. జిల్లాలో కరువుపరిస్థితులను తెలుసుకోడానికై ఆయనరాకనాక చరిత్రాత్మక సంఘటన చేయాలని జిల్లా కాంగ్రెసీయులు గట్టి ప్రయత్నమే చేశారు.

అసలే కరువుకాలం; పైగా వేసవి చూడాలనే ఆసక్తితో చుట్టుప్రక్క ప్రాంతాల నుంచికూడా జనం బాగానేవచ్చారు. 'జనాన్ని తోలారు' అనేమాట వినరాకపోలేదు గానీ, ఎందుకువిర్వాహకులు చెప్పేవారు కాస్తర్లో రాజీవ్, ఆయనవెంట ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డి, వ్యవసాయ మంత్రి జనార్ధనరెడ్డి, పిసిసి అధ్యక్షుడు పి. దాస్, మంత్రి హనుమంతరావు ప్రభృతులు - తర్వా



మానుకోవాలని ఆయనన్నారు.

ఆ విషయానికి తర్వాతవద్దాం; ముందు రాజీవాగమన సందర్భంలో స్వాగత సన్నాహార్భాట విశేషాలను వివరించ ఆయన వస్తున్నాడన్నారు. ప్రభుత్వం మాత్రం దానికి ముఖ్యమంత్రి పర్యటనవే అధికారముద్ర వేసినా, ఆర్భాటమంతా రాజీవ్ రాకకోసమేనని తెలియనిదెవరికి? వేళ, మిడిసిపాటే యెండ. అయినా జనం బాగానేరావడం ఆశ్చర్యపడవలసిన విషయమే. దర్గామైదానం కిటకిటలాడకపోయినా, దట్టంగానేనిండింది. రాజీవ్‌ను కూడా బాగానేఉంది రావాలనుకున్న వాళ్లకు రవాణాసౌకర్యం కల్పించడం తప్పెట్లా అవుతుంది - అన్నారువాళ్ళు.

వరే, అదిపోనీండి. 4గంటలకు హెలి మిట్ట పోలీస్‌మైదానంలో దిగారు అక్కడ పరిచయాలు ఎగైరా కాలక్షేపాలతర్వాత దర్గామైదానంలో సభ.

—కొరవ 7 వ పేజీలో

## అసంతృప్తులకు పి. వి. అండ దొరికిందా?

రాష్ట్రరాజకీయాలు ఈవారంలో అనూహ్యమైన మలుపు తిరిగాయి. ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డికి వ్యతిరేకంగా అసమ్మతివాదులు బలం పుంజుకుంటున్నారు. వీరికి ఢిల్లీనుంచి, శ్రీ పి. వి. నరసింహారావు ఆశీర్వాదం లభించింది. ఈ అసంతృప్తజీవులకు స్థానిక నాయకుడు అంజయ్య.

రాజకీయాలలో స్నేహమైనా, శత్రుత్వమైనా తాత్కాలికమే. లేకుంటే నెల రోజులక్రితం రాష్ట్రనాయకుడుగా విజయభాస్కరరెడ్డిని ఎంపిక చేయించినవారిలో పి. వి. ప్రథముడు; ఆయన మాస్కో నుంచి పంపిన నిర్ణంతి సందేశమే లేకుంటే విజయభాస్కరరెడ్డికి గద్దెనెక్కే యోగమేవుండేదికాదు. అటువంటి పి. వి. నెలలోగానే ముఖ్యమంత్రి క్రింద గోతులు తవ్వడం, ఆయన నాయకత్వానికి తూట్లు పొడవడం విచిత్రంగానేవుంది.

విరాధారమైన, కల్పితమైన వార్తకాదిది మొన్న 11తేది సాయంత్రం

**హైదరాబాదు లేఖ**

పి. వి. ఢిల్లీలో తన ఇంట అసంతృప్తజీవుల సమావేశం జరిపారు. గతిలో తలపులు బిడాయించుకొని జరుపుకొన్న ఈ రహస్య సమావేశంలో మాజీ ముఖ్యమంత్రులుకాక, ప్రభాకరరెడ్డిపంటి ముఖ్య మాజీ మంత్రులుకూడా పాల్గొన్నారు. మంత్రిపదవుల పంపకంలో తమవర్గానికి జరిగిన అన్యాయం అంజయ్య. పి. వి. తల బోసుకొన్నారట. దీనికి ప్రతిగా ముఖ్యమంత్రిని ఢిల్లీ హైకమాండులో బలహీన చేయాలని. రాజకీయంగా అప్రతిష్ఠపాలు చేయాలని వారు ఒక పథకం తయారుచేసినట్లున్నారు.

ఎంత గొప్పంగా వుంచినా ఇది బయటకు పొక్కింది. అవులిస్తే పేగులు లెక్కపెట్టగల విజయభాస్కరరెడ్డి ఈ కుట్రను వెంటనే పసిగట్టాడు విజయభాస్కరరెడ్డి అంజయ్య. భవనం వంటివాడు కాదు కదా- ఆయన పి. వి. ని ఢిల్లీలో మర్యాదపూర్వకంగాకూడా పలకరించకుండా తిరిగి

—కొరవ 7వ పేజీలో

BLUE FOX?
FUNNY, WHAT IS IT?
WAIT - YOU'LL KNOW IT
NEXT WEEK!
BlueFox

# ఎన్. టి. ఆర్. ను కృష్ణ ఎదిరిస్తాడా?

'తెలుగుదేశం' పట్ల, తెలుగు సినిమా పరిశ్రమ స్పందన ఏమిటో ఇంకా స్పష్టంగా బయటపడలేదు. పరిశ్రమకు సంబంధించిన ఏ వ్యక్తి, ఈ రాజకీయాలలో తలదూర్చడానికి సిద్ధంగాలేదు; కనీసం తమ అభిప్రాయాన్ని బయటపెట్టడానికికూడా ఎవరూ సాహసించడంలేదు. అంత నిశ్శబ్దంగా, గుంభనగావుంది వ్యవహారం.

ఎన్. టి. రామారావు అంటే పరిశ్రమలో ఇంకా భయంపోలేదు; బెదురు తగ్గలేదు. మున్నెన్నడూలేని విధంగా పరిశ్రమను కంటిచూపుతో కదిలించి, అదిలించిన వ్యక్తిత్వం రామారావుది; ఆయనంటే అందరికీ సింహస్వప్నమే. కేవలం పెద్ద నటుడనే గౌరవమేకాదు, రామారావులోని కక్షసాధింపు ధోరణి, ఎదుటివ్యక్తిని అణగదొక్కే తత్వం పరిశ్రమలోనివారికి ఇన్నేళ్ళుగా అనుభవం. అందువల్ల ఆయనంటే గౌరవంమాట ఎలావున్నా, ఏమిజరిగితే ఏమిచేస్తాడో, ఎట్లా కోపగించుకొంటాడో తెలియక ఇన్నాళ్లు అందరూ అణిగిమణిగి వుంటూవచ్చారు. ఇప్పుడు రామారావు చిత్రపరిశ్రమకు దూరమైతే, ఆనందించేవారే ఎక్కువ. కానీ, ఆ సంతోషం లోపల దాచుకోవడంతప్ప, పైకిచెప్పి, బయటపెట్టడానికి ఎవరికీ ధైర్యంలేదు. పరిశ్రమమీద ఆయనపట్టు అటువంటిది.

**★★ సినిమా ★★**

రామారావు రాజకీయపార్టీ పెట్టినా దానిలోనే తలమునకలుగా తిరుగుతున్నా, ఆయన సినిమా పరిశ్రమనుంచి పూర్తిగా దూరంకాలేదు. ఆయననటించిన 'నా దేశం' ఇంకా నిర్మాణదశలోనేవుంది; చండశాసనుడు తుదిమెరుగులు దిద్దుకొంటున్నాడు. ఇవికాక పోతులూరి వీరబ్రహ్మం వంటి స్వంత చిత్రాలున్నాయి. ఆయనకు స్వంతంగా స్టూడియోవుంది; హైదరాబాదు, విజయవాడ నగరాలలో సినిమాహాళ్లున్నాయి. ఆయన నటించిన చిత్రాలు ఇంకా ప్రదర్శనపొందుతూనేవున్నాయి.

వీటన్నింటివల్ల సినిమారంగంతో ఆయనకు సంబంధం తెగతెంపులుకాలేదు. ఏ క్షణమైనా మళ్లీ పరిశ్రమలో కాలూనే అవకాశంవుంది. ఒకవేళ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, తాను మాత్రం తనపార్టీ ప్రయోజనం కోసమైనా సినిమాల్లో నటిస్తానని ఆయన ఒకవైపు ప్రకటిస్తూనేవున్నాడుకూడా—

ఈ పరిస్థితులలో సినిమాపరిశ్రమలోని వారెవ్వరూ ఆయన రాజకీయాలమీద వ్యాఖ్యానం చేయలేకపోవడం సహజం; వ్యక్తిగతాభిప్రాయాలకన్నా, వ్యాపారమే వారికి ముఖ్యం!

ఐతే, అందరూ ఈ బెదురుతోనే వుంటారా? తెలుగుదేశం ఆవిర్భావంలోనే ప్రకాశ్ పంతులు మనుమడు విజయచందర్ దానిని దుమ్మెత్తి పోశాడు. ఆయన పరిశ్రమలో అల్పజీవికావటంవల్ల ఎవరూ పట్టించుకోలేదు. పోతే, విప్లవ నటుడు మాదాల రంగారావుకూడా రామారావును విమర్శిస్తున్నాడు- బాహాటంగానే వ్యతిరేకప్రకటనలిస్తున్నాడు. ఆయననిరసన పరిశ్రమప్రతినిధిగాకాక కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగానే ప్రతిధ్వనిస్తుంది. ఐతే, రామారావుకోసం ఆపార్టీయే పడిగాపులు కాస్తున్నప్పుడు, ఆయన పట్టీపట్టనట్లున్నా ఆయన అనుగ్రహంకోసం అర్రులుచాస్తున్నప్పుడు, రంగారావు నోరు మూతపడడం ఖాయం.

ఇక మిగిలిందెవరు? ఇది కొండంత ప్రశ్న. ఇప్పుడు! కాంగ్రెసువారిఆశలన్నీ అక్కినేనిమీద, కృష్ణమీద కేంద్రీకృతమౌతున్నాయి. నాగేశ్వరరావు లౌకికుడు; నిండుకుండవంటి మనస్తత్వం. అనకు అందకుండా, పోకకు పొందకుండా తప్పించుకొనిపోగల ధన్యుడు. అటువంటి వ్యక్తి రాజకీయాలలోకి తలదూరుస్తాడా? సాటినటుడితో విభేదిస్తాడా? ఐతే, రామారావుతో జగడం పెట్టుకున్నంతమాత్రాన నాగేశ్వరరావుకు జరిగే నష్టంఏమీ లేదు. పరిశ్రమలో ఆయనెంతో, ఈయనంతే; ఎంతవరకు నిజమోగాని, రామారావును తిరిగి పరిశ్రమలోకి రానివ్వకుండా చేయడంలో అక్కినేని నిమగ్నమైవున్నాడని చెప్తారు. నిజమెంతో, అబద్ధమెంతో మనకు తెలియదు. ఎన్.టి.ఆర్.ను పూర్తిగా రాజకీయాలఊబిలోకి దించి, సాధుమానుకొని దెబ్బకొట్టాలని అక్కినేని పథకమట. నాగేశ్వరరావు ఏదిచేసినా నిశ్శబ్దంగానే చేస్తాడు; అంతవరకు నిజం.

పోతే, కృష్ణ. కృష్ణకు మొదటినుంచి కొండను ఢీకొనే పొట్టేలుగానే పేరు. రామారావు ప్రభ దేదీప్యమానంగా వెలుగొందుతున్న రోజులలో కూడా కృష్ణ ఆయనను ఎదిరించి, అల్లూరి సీతారామరాజు, కురుక్షేత్రంవంటి చిత్రాలు నిర్మించి నిలబడగలిగాడు; అదునుచూసి దెబ్బ కొట్టగల్గాడు. అప్పటినుంచి ఆయనకు ఎన్.టి.ఆర్.తో అంతగా సఖ్యతలేదుకూడా! ఈ కలహాన్ని మనసుమ ఉపయోగపెట్టుకోడానికి కాంగ్రెస్‌నాయకులు గట్టిగా కృషిచేస్తున్నారు. కృష్ణమీద అపారమైనఆప్యాయతను ఆదరణ కురిపిస్తున్నారు. దశాబ్దంగా వాయిదా పడుతూ వస్తుండిన కృష్ణ స్టూడియో ఇప్పుడు శరవేగంతో నిర్మాణమౌతుంది. గాంధీహిల్స్‌లో నిర్మితమౌతున్న ఈ పద్మాలయ స్టూడియోకు ప్రభుత్వంనుంచి లభిస్తున్న ప్రోత్సాహం అంతింతకాదు.

## ఎన్. టి. ఆర్. ను తిరిగి సినిమా రంగానికి రానివ్వకుండా అక్కినేని పథకం?

★

## హైదరాబాద్‌లో కృష్ణ అభిమానుల వాల్‌పోస్టర్ల అర్థమేమిటి?

స్థలం కేటాయింపులో కాని, కరెంటు, నీళ్ల తదితర ప్రాథమికావసరాల కల్పనలో గాని అధికారులు పోటీపడి చేయూతనిస్తున్నారు.

చేసినదానికి ప్రతిఫలం ఆశించడం కాంగ్రెసువాదులలక్షణం; కృష్ణకుమాత్రం

—కొరవ 12 పేజీలో


కేంద్ర ప్రతిపక్షాలు పట్టుదలతో దాడిచేశాయ్ ఆనాడు గాంధీపై
రాష్ట్ర అసమ్మతి వర్గాలు (ఇం. కా.) అరచి గీ పెడుతున్నాయ్ రెడ్డిపై
యేది యేమైనా ఎవరు కాదన్నా

జాతికి నేత మా ఇందిరాగాంధీ
జిల్లా అధినేత మా జనార్దనరెడ్డి



మన జనార్దనరెడ్డి

అక్షరాలా ఇది ఈనాటి యువతరం మాట
వినిపిస్తోంది రాజకీయం నడిచే ప్రతిచోట.

రాజీవుని రాకకు కారకుడైన
జనార్దనరెడ్డిగారికి నా అభినందనలు



జంధ్యం రవీంద్రప్రసాద్
కొండాయపాలెం

# జిల్లావార్తలు

(5 వ పేజీ కొరవ)

...క్షేత్రాలు. వీటిన్నింటినీకలిపి, పంట కాలువలు, వాటికి లెవెల్‌మెంట్లు, వాటి మీద రోడ్లు వగైరాలు నిర్మించాలని ఉదయగిరి సమితి అధ్యక్షుడు, శ్రీ ఎం.వి. వీరయ్యరెడ్డి కోరుతున్నారు. కరువు ఏటావుండి కాబట్టి, దానికోసమైనా ఈ పనలు వెంటనే ప్రారంభించాలని ఆయన కోర్కె - ప్రారంభించండి!

## ఆత్మకూరులో కలెక్టరు- 20 మందికి పట్టుపురుగులు!

ఆత్మకూరు తాలూకా, కమ్మవారిపాళెంకి చెందిన మజరా గ్రామం వెంగపాడులో 20మంది హరిజనులనిరుపేద బ్రతుకుల్లో వెలుగునింపింది కలెక్టరు కుమారి కె. సుజాతారావు. ఈ హరిజనులకోసం 20 ఎకరాల భూమిని సాగుయోగ్యంచేసి, వారంరోజుల వ్యవధిలో ఫిల్టర్‌పాయింట్లు వేసి కరెంటుమోటార్లు బిగించి. దున్నించి మల్బరీచెట్లు నాటించింది ఆమె. మొన్న గాంధీజయంతిరోజు ఆమె స్వయంగా వచ్చి, ఈ హేంంలో లాంఛనంగా తొలిమొక్క నాటి, దిహడా. వీరిలో 9 మందిని బెంగుళూరుకుపంపి పట్టుపురుగుల పెంపకంలో శిక్షణ ఇప్పించి, ఆ తర్వాత అక్కడొక కేంద్రం నెలకొల్పుతారు.

ఈసందర్భంగా చిన్న, పెద్దకాలువళ, కావెట్లపీడల, పండిన్న, పామయిపీలు ప్రోటోకాలులేకుండా నిరాడంబరంగా కలిసి మాట్లాడిగ్యారు. జి. ప చేర్మెన్ శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, ఎమ్మెల్యే డా. వి. సుందరరామిరెడ్డి, తాసిల్దారు శ్రీ వి. వి. సుబ్బయ్య, బి. డి. ఓ. శ్రీ రాజా. శ్రీ అంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు, ఎ.పి.ఎస్. ఐ.డి.సి. అధికారులు, శ్రీ బాలకృష్ణమనాయుడు, శ్రీ వి. గోవిందరెడ్డిని కలెక్టర్ ప్రశంసించారు; హరిజనులు, స్థానిక వి. డి. ఓ. శ్రీ అబ్బయ్యరెడ్డిని పొగిడారు.

## ఆత్మకూరు స్కూలుస్వాహా- కార్యదర్శిని అదృశ్యం!

ఆత్మకూరు ఎ. సి. ఎం. ఎయిడెడ్ స్కూలు కార్యదర్శిని శ్రీమతి కె. సరోజిని టీచర్లకు ప్రభుత్వం ఇచ్చిన 28,605 రూపాయలగ్రాంటు చేజిక్కించుకొని, పలాయనం చిత్తగించిందట; ఆమెజాడ ఎవరికీ తెలియడంలేదు.

1975లో స్థాపించిన పాఠశాలయిది. దీంట్లో కమిటీ సభ్యులు, టీచర్లు, సిబ్బంది అంతా సీక్! పిల్లలదగ్గరఫీజులు వసూలు చేసి పాఠశాల నడిపేవారు. ఐతే ఏడుదు ఈస్కూలుకు ప్రభుత్వం గ్రాంటు మంజూరుచేసింది. ఈ నిధులమంజూరు కోసం టీచర్లదగ్గరనుంచి పెద్దమొత్తం గుంజినట్లుకూడాచెప్తారు. ఐతే ఆగ్రాంటును కమిటీ కార్యదర్శి స్వాహాచేయబోతుందని అప్పుడే స్కూలుటీచర్లు భయపడ్డారు. అధికార్లకు, పత్రికలకు ఫిర్యాదు చేశారు. కాని కార్యదర్శి శ్రీమతి సరోజిని ఆ టీచర్లను ఎట్లో మాయచేసి, వారి ఫిర్యాదులను ఉపసంహరింపజేసింది.

ఇదిట్లావుండగానే, ఇటీవల ఆ నిధులు పాఠశాలను చేరాయట; అవి చేతిక్కగానే తక్షణంగా వాటిని డ్రాచేసుకొని, సరోజనమ్మ అదృశ్యమైపోయిందట; టీచర్ల నోట్లో మట్టిపడింది. ఈ కుంభకోణంమీద పోలీసు దర్యాప్తుకూడా జరుగుతున్నదట. కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి కె. సుశీల విద్యామంత్రికి, అధికార్లకు ఈవిషయమై ఫిర్యాదుచేసింది. కోర్టులోకూడా దావా వేసిందట.

## ఈవారం చిత్రం

( 5వ పేజీ కొరవ)

వారు ఉన్నవూరువదిలిపెట్టారట. మొదట రెడ్డిపాలెంచేరారట. అక్కడా అదేకథ. అక్కడినుంచి బుచ్చికివచ్చారట.

బుచ్చిలో దారం తెగిపోవడంకాదు; మొదటికే మోసంవచ్చిందట. నాలుగేళ్ళ క్రితం అగ్నిప్రమాదంలో 21 మగ్గాలు బుగ్గిపాలైపోయాయట. ఇక అంతటితో వాళ్ల మగ్గాలకు పగ్గాలువేసేసి, ఎవరి దోవన వాళ్లు ఏదో ఒక వృత్తి చూసుకొన్నారు. కొంతమంది తమ్మారెడ్డిపాలెం వెళ్ళారు; కొందరు కోవూరు చేరారు. ఓబులేసు మాత్రం అటుతిరిగి యిటుతిరిగి, కడకు కొత్తపేటకే చేరుకున్నారు. అక్కడైనా మగ్గంజోలికి పోవడంలేదట.

మగ్గంకాకపోతే ఉగ్గం అవుతుంది మరోకటవుతుంది అదికాదిక్కడసమస్య. అసలీ దారం తెగిపోవడమనే దారుణం ఏమిటి? ఎందుకు జరుగుతుంది? 'చేతబడి' అని మన వాళ్ళ మూఢనమ్మకం. బుచ్చి హేతువాదులు కొందరు కొత్తపేటవెళ్ళి విచారించి వచ్చారట. దారంతెగడం ప్రత్యక్షంగానే చూశారట. వాళ్లకూ అదేమిటో అంతుచిక్కినట్లు లేదు.

హేతువాదులతోనే ఈ సమస్య తేలిపోతుందనుకోవడం పొరపాటు. ఈ సంఘటనమీద మరింతలోతుగా, శ్రద్ధగా పరిశోధన జరిపి, దీని కథా కమామీషు ఏమిటో తేల్చడం అవసరం. ఇది బలహీన వర్గాలలకు బ్రతుకుతెరువుకు సంబంధించిన విషయంగనుక, ప్రభుత్వం శ్రద్ధ వహించాలి. ○

## సినిమా

(11 వ పేజీ కొరవ)

దానికి మనసొప్పుంపులభిస్తుందా? ఆయన సంగతి ఏమోకాని, 'కృష్ణ ఫ్యాన్స్' పేరుతో, రామారావును విమర్శిస్తూ రాజధాని గోడలమీద నినాదాలు వెలుస్తున్నాయి. ఆ నినాదాలలో రాజకీయంగానే గాక, వ్యక్తిగత విమర్శకూడా వుంది. రామారావు దానవల్లభత్వాన్ని, ఆయన ఫ్యూడల్ మనస్తత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి; సవాలుచేస్తున్నాయి.

వీటితో కృష్ణకు ప్రత్యక్షసంబంధం లేకపోవచ్చు, కాని. ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ గోడలమీదకూడా తాటికాయంత అక్షరాలతో కన్పిస్తున్న ఇవి కృష్ణ దృష్టికి పోకుండా వుంటాయంటే నమ్మగలమా? వీటిపట్ల ఆయన మౌనాన్ని అర్థం చేసుకోలేమా?

కృష్ణ ఇప్పుడిప్పుడే 'తెలుగు కాంగ్రెస్' ని బహిరంగంగా ఎదిరించకపోవచ్చు; కాని ఎన్నికలలో అయినా ఆయన కాంగ్రెసు నాయకులతో చేతులు కలుపుతాడని పుకార్లు వ్యాపిస్తున్నాయి. రామారావుకున్నంత సినీప్రజామోహం లేకపోయినా కృష్ణకుకూడా ప్రజలలో పలుకుబడివుంది. అభిమానులున్నారు. ఉపకారశక్తిగానైనా వారు రామారావును దెబ్బతీస్తారు: తీయగలరు. అదీగాక, కృష్ణ స్పష్టంగా బయటపడితే, అనుసరించే వారెందరో సినిమా పరిశ్రమలో కాచుకొని వున్నారని చెప్తున్నారు- ఎంతవరకు నిజమో మరి!

ఏది ఏటుపోయినా, రామారావు రాజకీయాలవల్ల సినిమావాళ్లు ఒక విధంగా లాభపడ్డారు హైదరాబాదులో చౌకగా అందరికీ ఇళ్ళస్థలాలు లభిస్తున్నాయి. ఈవిషయంలోమాత్రం హిందీ నటులు కూడా తెలుగువారితో పోటీ పడ్డారు-లాభపడ్డారు.

ఇంతేసంగతులు. ○

భవన నిర్మాణ భద్రతకు
రాశి
సిమెంటు
అథరైజ్డ్ స్టాకిస్ట్స
దేవరాయ ఏజెన్సీస్
పొగతోట. నెల్లూరు.
ఫోన్ : 4343

# శ్రద్ధాంజలి



## శ్రీమతి గాలి ధనలక్ష్మి

అకస్మాత్తుగా 8-10-82 తేది శుక్రవారం మరణించారు.

ఆమెకు మా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

-ఆమె ఉత్తరక్రియలు-

20 అక్టోబర్ 1982 బుధవారం ఉదయం 10 గం॥కు
నెల్లూరు కాశీశేలవారి అగ్రహారము (పొగతోట) లో
స్వగృహమునందు జరుగును.

గాలి వెంకటప్పనాయుడు (భర్త)
వేలమూరు రామకృష్ణప్రసాద్ (తమ్ముడు)
Lecturer : NBKRIST
వేలమూరు జ్ఞానప్రసూనాంబ (కుమార్తె)
గాలి వెంగమాంబ (కుమార్తె)

గాలి రవిశంకర్ (కుమారుడు)
గాలి రవీంద్ర (కుమారుడు)
గాలి నారాయణస్వామినాయుడు (మరిది)
గాలి మాధవయ్యనాయుడు (మరిది)

మరియు HOTEL R. R. R. Gandhi Squire, Mysore పాలకవర్గం మరియు సిబ్బంది

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-3. (A. P.)